

# మొక్కలతోనే మానవ మనుగడ

చేర్యాల, మన చౌరాస్తా : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం తమ వార్డులోని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రజల మనుగడకు చెట్లు పెంచాలని తెలిపారు. రోడ్ల వెంబడి నాటే మొక్కల విషయంలో విద్యుత్ వైర్లకు ఇబ్బందులు కాకుండా చిన్నగా పెరిగే మొక్కలను విద్యుత్ వైర్లు ఉన్నచోట నాటుతూ లేనిచోట ఏపుగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటి సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్క సంరక్షణ చూసుకోవాలన్నారు. అకారణంగా చెట్లు నరికితే జరిమానను ఆ వ్యక్తులకు తప్పక విధించాలన్నారు భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**చేర్యాల, మన చౌరాస్తా :** వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని, తెల్ల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. అందులో భాగంగా చేర్యాల మున్సిపాలిటీకి చెందిన వెలగల సంపత్ కు సీఎం సహాయనిధి నుంచి రూ.52,500 మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి బాధితునికి చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, సందీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన కట్కూర్ నాయకులు

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కట్కూరు కురుమ సంఘం నాయకులు కలిశారు. మంగళవారం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకుడు ముసిని రాజు ఆధ్వర్యంలో కట్కూర్ కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కట్కూర్ కురుమ సంఘం సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పబ్బలా ఎల్లయ్య, ఎర్ర మల్లయ్య, ఒగ్గు ఐయాలం, ముసిని ఎల్లయ్య, ఎనుగుల పవన్, గుడెస ఓజలు, మల్యాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ సుగుణాకర్‌రాజుకు

# ఘన సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** తొర్రూర్‌కు బదిలీ అయిన డాక్టర్ సుగుణాకర్ రాజు వీడిక్కోలు సభ ఘనంగా జరిగింది. మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ సభలో ఆయనను ఘనంగా డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణాకర్‌రాజు 24 ఏళ్లుగా జనగామ జిల్లా హాస్పిటల్‌లో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ అనురాధ, సూరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రొఫెసర్లు నర్సింగ్, డాక్టర్లు శంకర్, చంద్రమౌళి, స్వప్న, లింగమూర్తి, మహేష్ కుమార్, విద్యావతి సిస్టర్ సెలెస్టినా, ఇందిరా, విజయ రాణి, మరియమ్మ, కాజ షరీఫ్ పాల్గొన్నారు.



**WANTED** **విలేకరులు కావలెను**



www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

**సెల్ : 9676400812**